ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగ నియామక పత్రాలు జేసీ అందజేత

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీలో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన 20 పోస్టులను భర్తీచేస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఎస్ సి, ఎస్ టి బ్యాక్ లాగ్ పోస్టులకు అన్ని అర్హతలతో ఎంపికైన 20 మందికి జాయింట్ కలెక్టర్ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. 2019- 20 సంవత్సరానికి గాను 14 పోస్టులు , 2020-21 సంవత్సరానికి గాను 6 పోస్టులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలకు ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేశారు. ధరఖాస్తు చేసుకొని, ప్రతిభ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ఆఫీస్ సబార్డినేట్, క్లాస్ రూం అటెండెంట్ మొదలగు పోస్టులకు సంబంధించి జాయింట్ కలెక్టర్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు అంకితభావంతో విధులు నిర్వహించి సమాజంలో వెనుకబడిన వారి అభ్యున్నతికి తమ వంతు సేవలు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఆర్ఓ శ్రీనివాసమూర్తి , ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమణ మూర్తి , కలెక్టరేట్ పరిపాలన అధికారి ఈశ్వర రావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీఎంఆర్డీఏ సెక్రటరీగా సిహెచ్.రంగయ్య

విశాలాంధ్ర-విశాఖ: వీఎంఆర్డీఏ సెక్రటరీగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సిహెచ్. రంగయ్య శనివారం ఉదయం భాద్యతలు స్వీకరించారు. అనంతరం ఇన్ఛార మెట్రో పోలిటన్ కమిషనర్ డాక్టర్ ఎ.మల్లికార్జునను మర్యాదపూర్వకంగా కలిశారు. సిహెచ్.రంగయ్య గతంలో ఏపీఐఐసి జోనల్ మేనేజర్ గా భాద్యతలు నిర్వహించారు.

రహదారి పనులు వెంటనే చేపట్టాలి : గిరిజనుల ఆందోళన

విశాలాంధ్ర-అనంతగిరి : రెండు సరిహద్దు మండలాలైన అనంతగిరి మండలం డెక్క పురం. గ్రామం హుకుంపేట మండలం పట్టుకదౌడ గ్రామా లకు మంజూరైన రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఆయా గ్రామాల పిటిజీ గిరిజన ప్రజలు శనివారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు రెండు ఈ సందర్భంగా గ్రామస్తులు కిల్లో .సింగురు ఆనంద్. ప్రసాద్ కృష్ణ లు మాట్లాడుతూ జెడ్పిటిసుల ఎంపీపీ. కృషివలన తమ గ్రామానికి రోడ్డు మంజూరుకావడంతో సమస్య తీరుతుందని సంబర పడ్డామని అయితే శంకుస్థాపన వరకే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 23న రెండు మండలాల జెడ్పిటిసిలు స్థానిక ఎంపీపీ స్థానిక సర్పంచ్ లతో రోడ్డు పనులు శంకుస్థాపన చేపట్టాలని అయితే ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ దీన్ని అడ్డుకోవడం విడ్డూరమని అన్నారు. తమ ఓట్లతో గెలుపొందిన ఎమ్మెల్యే తమ గ్రామాల అభివృద్ధికి ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా గెలుపొంది మూడు సంవ త్సరాలు కావస్తున్న తమ బాధలను పట్టించుకోలేదని జెడ్పిటిసిలు ఎంపీపీ సర్పంచులు సర్పతో తమ గ్రామానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్ల తర్వాత గ్రామాలకు రోడ్డు సౌకర్యం మోక్షం కలుగుతుందని ఎన్నో ఆశలు పడ్డాము కాని ఎమ్మెల్యే అడ్డుకోవడం ఎంతవరకు న్యాయమని అన్నారు. ఇప్పటికైనా సరే రోడ్డు పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరారు.

రాహుల్ గాంధీపై అనర్హత వేటు..ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు

విశాలాంధ్ర-పెందుర్తి : జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై పార్లమెంటులో అనర్హత వేటు వేయడం దారుణమని పెందుర్తి నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు విన్నకోట రాము, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు టి విశ్వనాథం, రామా నాయుడు, ఆర్ ఆర్ నాయుడు విమర్శించారు. భారతదేశం కోసం తమ ప్రాణాలను, జీవితాన్నిఅంకితం చేసిన రాహుల్ గాంధీ కుటుంబానికి ఈ చర్యతో తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ పెందుర్తిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీని పార్లమెంట్ నుంచి తొలగించడం దేశానికి సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, ఈ తరుణంలో రాహుల్ గాంధీ లాంటి నేతపై వేటువేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కే విశ్వనాథం, ముక్క రామునాయుడు. కే ఈశ్వరరావు పాల్గొన్నారు.

మండల అభివృద్ధి అధికారిగా ఆర్‌విఎస్ రమేష్

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో మండల అభివృద్ధి అధి కారిగా ఆర్‌విఎస్ రమేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు ఆయన మాట్లాడుతూ జి మడుగుల మండల అభివృద్ధి కార్యాలయంలో పనిచేస్తూ పై అధికారులు ఆదేశాలమేరకు ముంచింగిపుట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించానని ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో కే కిరణ్ కుమార్ 6 నెలల ట్రైనింగ్ నిమిత్తం వెళ్లడంతో నేను బాధ్యత తీసుకోవడం జరిగింది అన్నారు అలాగే మండల ప్రజలకు అందుబాటు ఉండి తమ విధులు నిర్వహిస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరమణ టైపిస్ట్ కె.రామారావు సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ సబ్ జూనియర్ త్రో బాల్ పోటీల్లో కాంస్యం

సాధించిన కణితి హైస్కూల్ విద్యార్థినులకు అభినందనలు

విశాలాంధ్ర -కూర్మన్నపాలెం : ఇటీవల జరిగిన జాతీయ సభ జూనియర్ త్రో బాల్ పోటీల్లో తేదీ 28-3-2023 నుంచి 30-3-2023 వరకు జరిగిన జాతీయ త్రో బాల్‌పోటీలో ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు సెమీ ఫైనల్స్ అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పథకం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపిన వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు విశాఖపట్నం జిల్లా గాజువాక మండలం వడ్లపూడి కణితి హై స్కూల్ విద్యార్థినిలు సిహెచ్ సునీత, ఎం తేజశ్రీ, ఎస్ సాయి లికిత,డి చందన, డి చేర్మిష, ఎన్ రిషిత అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పథకం సాధించారు.ఈ ప్రతిభకు గాను కణితి పాఠశాల పేరును మారు మోరోగిందని రాష్ట్రంలో కూడా, విశాఖలో కూడా కణితి హై స్కూల్ పేరు నుంచి నిలబెట్టారని విద్యార్థి విద్యార్థులకు పేరుపేరునా అభినందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కణితి హెచ్ఎం బి సూర్యప్రకాష్, ఏ శ్రీనివాస్, పి శ్రీనివాస్, పి టీ మాస్టర్ మున్నాజీ,మరియు 87వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ప్రగడవేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, దాక రాజగోపాల్, ప్రగడ రాము దాసరి అప్పడు తదితరులు పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందించారు స్కూల్ కమిటీ సభ్యులు పేరెంట్స్ పాల్గొన్నారు

క్షయ వ్యాధిని తరిమికొడదాం...

విశాలాంధ్ర-అనంతగిరి: ఏజెన్సీ ప్రాంతాలలో క్షయ వ్యాధిచాప కింద నీరుల విస్తరిస్తుందనిక్షయ వ్యాధి పట్ల అవగాహన లేకపోవడంతో గిరిజనులు మృతి చెందుతున్నారని, ప్రభుత్వం వారుసరఫరా చేస్తున్న మందులనుజాగ్రత్తగా క్రమం తప్పకుండా వాడితే క్షయ వ్యాధిని తరిమి కొట్టవచ్చని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నుండి వచ్చిన వైద్య బృందం తెలిపారు.. క్షయ వ్యాధి పట్లగ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి తగిన జాగ్రత్తలు తీసుకుని విధంగా వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమం చేపట్టాలని, ముఖ్యంగా సంత జరిగే ప్రదేశాలలో వ్యాధి సోకటానికి ముఖ్య కారణం అని, క్షయ వ్యాధిగ్రస్తులు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకుని, తగిన వ్యాయామం చేయాలని వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో అనంతగిరి పిహెచ్సి సిబ్బంది మరియు వైద్యాధికారులు, డిస్టిక్ టీవీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, మరియు అనంతగిరి, పీహెచ్సి లంగుపర్తి పీహెచ్సి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పుష్కరిణిలో మృతదేహం ...

విశాలాంధ్ర-సింహాచలం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ పరిధిలో గల సింహాద్రినాధుని వరాహ పుష్కరిణి లో అనుమానస్పదంగా ఓ మృతదేహం లభ్యమైంది. అష్టన్న పుష్కరిణిలో శనివారం మృతదేహం తెలియాడుతూ కనిపించిందని స్థానికులు గోపాలపట్నం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని బయటకు. తీసి వివరాలు ఆరా తీశారు. మృతుడు ప్రహల్లాదపురం గ్రామానికి చెందిన కొలును అప్పలరాజు(42)గా గుర్తించారు. అప్పల రాజు రెండు రోజుల కిందట ఇంటి నుంచి బయటకు వెళ్ళాడని సమాచారం. ఇప్పుడు వరహా పుష్కరణిలో మృతిచెంది ఉండడంపై పలువురు అనుమానాలు వ్యక్తం 'చేస్తున్నారు. అప్పలరాజు పుష్కరిణిలో చేపల వేటకు వచ్చినట్లుగా స్థానికులు అనుమానిస్తున్నారు. ముఖంపై గాయాలుండడంతో ఎవరో హత్యచేసి పడి ఉంటారని బంధువులు ఆరోపిస్తున్నారు. గోపాలపట్నం పోలీసులు కేసుదర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం కేజీహెచ్ కు పోలీసులు తరలించారు

జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర- కోట వురట్ల: మండలంలో అమలవుతున్న జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేసి సకా లంలో పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారిని ఉదయశ్రీ అన్నారు. శనివారం ఆమె మండల స్థాయి అధికారులతో కలిసి కోటవురట్లలో గల జగనన్న గృహ నిర్మాణాలను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ గృహాలను వేగంగా పూర్తిచేయాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపనులపై చర్చించారు. సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైనసేవలు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవో పిఆర్‌డి ప్రేమ సాగర్, హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు, పంచాయతీ రాజ్ ఏఈ వర్మ, ఉపాధి ఏపీవో గంగునాయుడు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెరువు మట్టి అక్రమ వ్యాపారాలు

విశాలాంధ్ర-అచ్యుతాపురం: దుప్పి తూరు గ్రామానికి చెందిన కూనిశెట్టి బలిజవాని చెరువు (పెద్ద చెరువు)లో అక్రమంగా మట్టి త్రవ్వకాలు జరుపుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఉదయం 4 గంటలకు మొదలుకొని సాయంత్రం వరకూ ఖర్చులుపోను ఒక్కో ట్రాక్టర్‌కు పది వేల రూపాయల ఆదాయం ఉంటుందని గ్రామస్తులంటున్నారు. కేవలం నెల రోజుల్లో చెరువు మట్టి అక్రమంగా అమ్మకాలు జరిపి ఒక ట్రాక్టర్ మీద 3 లక్షలు రూపాయలు పైనే అక్రమ ధనార్జన చేస్తున్నారన్నారు. చెరువు మట్టి అక్రమ విక్రయాలు జరపకుండా, ప్రకృతి సంపదను కాపా దాలని అధికారులను గ్రామస్థులు కోరుకుంటున్నారు.

5న బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించండి

విశాలాంధ్ర-పాయకరావుపేట : దివంగత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు ఈ నెల 5న ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహిం చాలని అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు తుమ్మలపల్లి కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ మాదిగ దళితవాడలో ఉన్నటువంటి బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలను ముస్తాబు చేసే విధంగా వారితో మాట్లాడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. తుమ్మలపల్లి కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీతో బ్రిటిష్ లాఠి దెబ్బలకు ఎదురెళ్లి జైలుకెళ్ళిన మహనీయుడు బాబు జగ్జీవన్ రావ్ అని, రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ తో పని చేశారని, దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అనంతరం రిజర్వేషన్లు కాపాడే దిశగా అడుగులు వేసిన రాజకీయ దురంధరుడు డాక్టర్ బాబు జగజ్జీవన్ రావ్ అని కొనియాడారు.ఇటువంటి మహనీయుడు జయంతి వేడుకలు పండుగ లా జరుపుకోవాలని తెలియజేశారు.

రోడ్డు ప్రమాద బాధితునకు ఆర్థికసాయం

విశాలాంధ్ర -కె కోటపాడు: ఈ మండలం సింగన్న దొర పాలెం గ్రామంలో, ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన తెలుగుదేశం కార్యకర్త జమ్మాల గణపతిని మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయుకులు పైలా ప్రసాద రావు శనివారం పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఆర్ధిక సహాయం అందజేశారు. పైలా తో పాటు సర్పంచ్ వెలగల పైడంనాయుడు,వెలగల దేముదునాయుడు, వెలగల రాజేష్,వెలగల గణపతి, పిల్లల రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎదురు కాల్పుల్లో మావోయిస్టు మృతి..

విశాలాంధ్ర-చింతూరు.: చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి సరిహద్దులో ఉన్న గచ్చిరోలి జిల్లాలో జరిగిన ఎదురు కాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందాడు ఈ ఘటనలో పోలీసులు పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు గచ్చిరోలి జిల్లా మౌజ తోడగట్ట వద్ద నక్సలైట్లు భారీ ఎత్తున మెరుపు దాడి ప్లాన్ చేసుకున్నారని విశ్వాసనీయ సమాచారం మేరకు ప్రత్యేక జవాన్లు, గచ్చిరాలి పోలీసులు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో అటవీ ప్రాంతంలోని కొండపై 60 నుండి 70 మంది మావోయిస్టులు పోలీసులకు తారస పడ్డారు. బిజియల్ ఇతర ఆయుధాలతో పోలీసులపై కాల్పులు జరిపారు . పోలీసులు కూడా ఎదురు కాల్పులు దీటుగా 30 నుండి 45 నిమిషాలు హెూరాహెూరీగా కాల్పులు జరిపారు. కాల్పులు జరుపుకుంటూ అడవిలోకి పరారయ్యారు. అనంతరం ఘటనా స్థలంలో పరిశీలించి చూడగా ఒక మావోయిస్టు మృతదేహం లభ్యమైనది. మృతి చెందిన మావోయిస్టు ను సమీర్ అలియాస్ సాధులింగ మోహన్ దా (31) గా పోలీసులు గుర్తించారు. ఇతనిపై నాలుగు కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు.2018 లో పోస్టే బొమ్ రా పోలీసులపై మెరుపు దాడి చేసి నందుకు కేసు నమోదయిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో పోలీసులు ఒక కంట్రీ మేడ్ రైఫిల్, బర్మా ర్ రైఫిల్, ఒక 303 రైఫిల్, పేలుడు పదార్థాలు, రెండు మ్యాగజైన్లు,30 యస్ యల్ అర్ రౌండ్లు,8 యం యం రౌండ్లు 3 రౌండ్ల రైఫిల్, 12బోర్ 4 రౌండ్లు, సాంసంగ్ కంపెనీ ట్యాబులు, రేడియో, కొంత నగదును స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని హెలికాప్టర్లో గచ్చిరోల్లి జిల్లా కేంద్రానికి తరలించారు.

మిషన్ వాత్సల్య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నర్సీపట్నం జనసేన కౌన్సిలర్ సౌజన్య

విశాలాంధ్ర-నర్సీపట్నం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పడుతున్న మిషన్ వాత్సల్య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ నర్సీపట్నం మున్సిపాలిటీ 9వవార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య కోరారు. శనివారం ఆమె మాట్లాడుతూ అనాధలుగా ఉన్న బాలబాలికలకు, వితంతువులు పిల్లలు కానీ, విడాకులు పొందిన తల్లిదండ్రుల పిల్లల కానీ, ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు గాని, ఆర్థికంగా శారీ రకంగా ఎటువంటి సహాయ సహకారాలు పొందని బాలబాలికలు, అంగ వైకల్య బాల బాలికలకు కేంద్ర ప్రభుత్వం రూ.4వేలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఎంపికైన బాలబాలికలకు నెలకు 4 వేల ఆర్థిక సహాయం అందిస్తుందని చెప్పారు. ఈ పథకం కోసం ఏప్రిల్ 15వ తేదీ లోపు అంగన్వాడీ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

జగన్‌తోనే ఇంటింటికి సంక్షేమ పథకాలు : బూడి

విశాలాంధ్ర-కే కోటపాడు : పింఛన్, రేషన్, ఎరువుల పంపిణీ ఏదైనా గాని గత తెలుగుదేశం ప్రభుత్వం క్యూలో నిలబెట్టి ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేరుగా ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందించి చరిత్రలో నిలిచాడని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. శనివారం కే కోటపాడులో జగనన్న ఆసరా నిధులు 10.4 3 కోట్ల చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో బూడి మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గానికి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక స్థానం కల్పించారని అన్నారు. సమావేశంలో కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి మాట్లా డుతూ అనకాపల్లి జిల్లాలో 34,935 సంఘాలకు 29 6.77 కోట్లు ఆసరా ద్వారా మహిళలు లబ్దిపొందుతున్నారన్నారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పశుసంవర్ధక శాఖ రైతు భరోసా ఉచిత ఆరోగ్య శిబిరం వైయస్సార్ చేయూత, మహిళా మార్పు చిరుధాన్యాల స్టాళ్లను వీరు పరిశీలించారు. అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతంలో పాల్గొన్నారు. అలాగే 104 వైద్య సేవల అంబులెన్స్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అనురాధ పక్కతి బాబురావు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పౌల్ట్రీ కాంప్లెక్స్ ను సందర్శించిన మంత్రి

మౌలిక సదుపాయాలు కల్పనకు నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం

విశాలాంధ్ర -అనందపురం: మండల కాంప్లెక్స్ సమీపంలో ఉన్న పౌల్ట్రీ కాంప్లెక్స్‌ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున శనివారం సందర్శించారు. 1984లో ఎన్టీ రామారావు హయాంలో సుమారు 30మంది ఎస్సీ ఎస్టీలకు పౌల్ట్రీ ఫారాలను కేటాయించి జీవనోపాధికి తోడ్పడ్డారు. అప్పటినుండి కొన్ని సంవత్సరాలు కోళ్ల పెంపకాలు సాగించారు. ఇటీవల హుధూద్ తుఫాన్ కారణంగా షెడ్లు విద్యుత్ స్తంభాలు ధ్వంసం అయ్యాయి. షెడ్లు పూర్తిగా శిధిలమవడంతో కొంతమంది మరమ్మతులు చేసుకొని ఉండగా మరికొన్ని షెడ్లు పూర్తిగా శిథిలమైపోయాయి, ఈ షెడ్లలో మౌలిక సదుపాయాలు విద్యుత్తు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఇటీవల దళితులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, షెడ్లను సందర్శించారు. అక్కడున్న పరిస్థితులను తెలుసు కొని అధికారులు పూర్తి సమాచారం అందించి మౌలిక వసతులు కల్పనకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే ముత్తం శ్రీనివాసరావును పూర్తి సమాచారం సేకరించి నివేదిక అందజేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ రామమూర్తి జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు బోనెల జోసెఫ్, ఆనందపురం తాసిల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో లవరాజు, దళిత సంఘం సీనియర్ నాయకులు సింహాద్రి రాంబాబు, చెన్న సత్యం, శంకర్ పాల్గొన్నారు.

గీతం వర్సిటీకి ఐఇఇఇ అవార్డులు

విశాలాంధ్ర -మధురవాడ: ప్రపంచంలోని అతిపెద్ద వృత్తి నిపుణుల సంస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐఇఇఇ) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లోని ఐఇఇఇ విద్యార్థి విభాగాన్ని ఈ ఏడాది అత్యుత్తమ విభాగంగా గుర్తిస్తూ (ఔట్ స్టాండింగ్ స్టూడెంట్ ఛాప్టర్) అవార్డును అందజేసింది. దీంతో పాటు విద్యార్థులను సాంకేతికంగా ప్రోత్సహిస్తు వృత్తి నైపుణ్యాలను పెంచడంలో కృషి చేస్తున్న స్టూడెంట్ బ్రాంచి కౌన్సిలర్ మరియు ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ మహ్మద్ ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తి కి అత్యుత్తమ వలంటీర్ అవార్డును, విద్యార్థి విభాగం అధ్యక్షుడు టి.పవన్ విగ్నేష్‌కు, బి.నీహారిక లకు అత్యుత్తమ స్టూడెంట్ వలంటీర్ అవార్డులను అందించింది. నిరంతరం కార్యక్రమాలతో పాటు నూతన సభ్యులను ప్రోత్సహించడం, విద్యార్థులలో ఐఇఇఇ పట్ల అవగాహన పెంచడం ద్వారా ఈ గుర్తింపు లభించినట్లు అవార్డు గ్రహీతలు తెలిపారు. కాగా వీరిని శనివారం జరిగిన కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి.విజయశేఖర్, ఇఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ జె.బి.సెవెన్త్‌లైన్, సిఎస్ఇ విభాగం అధిపతి ఆర్.శిరీష అభినందించారు.

పక్కకు నెట్టేసిన హెచ్చరిక బోర్డు

చెరువు గట్టును కూల్చిన అక్రమార్కులపై చర్యల్లేవ్!

చెరువుగట్టును చదును చేసిన దృశ్యం

విశాలాంధ్ర -వరవాద: జీవీఎంసీ 79వ వార్డు దేశపాత్రుని పాలెంలో అక్రమార్కులు బరితెగించారు. సర్వే నెంబర్ 322/2 కు చెందిన చెరువు గట్టుని కూల్చి వేసి అంతటితో ఆగకుండా ప్లాటుగా విభజించి రాళ్లు పాతేసారు. ఈ క్రమంలో సమీపంలో గల ప్రభుత్వ హెచ్చరిక బోర్డును సైతం పక్కకు నెట్టేసి ఆక్రమణకు పాల్పడ్డారు. చెరువు గట్టుపై అడ్డుగా ఉన్న చెట్లను సైతం కూల్చేశారు. పలువురు ఈ సమాచారాన్ని రెవెన్యూ అధికారులకు చేరవేయడంతో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సచివాలయం సర్వేయర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం విచారించి చెరువుగట్టును కూల్చిన అక్రమార్కులను గుర్తించారు. ఆ తర్వాత పక్కన పెట్టేసారు. ఇదంతా జరిగి రెండు నెలలు కావస్తోంది. వరుసగా ఫిర్యాదులు కూడా వెళ్తున్నాయి. కానీ ఇప్పటివరకూ అక్రమార్కులపై ఎలాంటి చర్యలు లేవు. వరుసగా రెవెన్యూ కార్యాలయానికి ఫిర్యాదులు వెళ్తున్నప్పటికీ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఫిర్యాదులు వెళుతున్నపుడల్లా సర్వేచేయించి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని చెబుతూ కాలయాపన చేస్తూ వస్తున్నారు. దీంతో చెరువుగట్టును ఆక్రమించి సొంతం చేసుకోవాలన్న అక్రమార్కుల ఆశలకు అవకాశం కల్పించినట్లుగా కనిపిస్తోంది. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకుని చెరువుగట్టును కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

4 న పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర

విశాలాంధ్ర-విశాఖ సిటీ: ఈ నెల 4న జరగనున్న పెదవాల్తేరు శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జరుగుతున్న మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వార్షిక జాతంకు భక్తులకు ఏ ఇబ్బంది కానీ అసౌకర్యం కానీ లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించా మన్నారు. వీరం దరి కోసం క్యూ లైన్లు ఏర్పాటు, మంచినీరు, మజ్జిగ, ప్రసాదం సరఫరా, పోలీసు భద్రత, జీవీఎంసీ పారిశుధ్య సిబ్బంది, విద్యుత్ దీపకాంతులు తదితర ఏర్పాట్లుచేశామన్నారు. భక్తులు దేవస్థానం సిబ్బందితో సహ కరించి శీఘ్రంగా అమ్మవారి దర్శనం చేసుకోవాలన్నారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పిండింట్ల శంకర రెడ్డి మాట్లడుతూ అమ్మవారి జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలనే ఉద్దేశ్యంతో నగరంలోని దీనికి సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను సమన్వయ పరచుకుని జాతరకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. వృద్ధులు, వికలాంగులకు శీఘ్రంగా అమ్మవారి దర్శనం జరిగేట్లు చూస్తామన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు గేదెల నాగరాజు, ముప్పల సురేష్, దేవస్థాన ధర్మ కర్తల మండలి సభ్యులు మాదు మంగరాజు, నీలాపు నైటమ్మ, నందూరి కృష్ణ మోహన్, గొంప సంతోష్ కుమార్ యాదవ్, మరడ నాగమణి, మారెడ్ల సత్య వెంకట రమణమ్మ, బుడుమూరు భారతి, సత్య శ్రీనివాసాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణమాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా శ్రీ పాడేరు మోదకొండమ్మ అమ్మ వారి పందిరి రాట

ప్రతిష్టించిన ఆలయ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-పాడేరు : ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, గిరిజనుల ఇలవేల్పు పాడేరులో వెలసిన శ్రీ మోదకొండమ్మ అమవారి ఉత్సవాలకు సంబంధించి పందిరి రాట ప్రతిష్ఠోత్సవం శనివారం ఉదయం వేడుకగా నిర్వహించారు. మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి వేదమంత్రోచ్చరణల నడుమ రాటను ప్రతిష్ఠించారు. పాడేరులోని సతకం పట్టు వద్ద ప్రతిష్టించిన రాటకు ఆమె తో పాటు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్బ నరసింగరావు, ఆయల ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్ళి సింహాచలం నాయుడు, ఉత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిన్నయ్యదొర, తమర్బ ప్రసాద్ నాయుడు, సవర కొండబాబు, సర్పంచ్ కొట్టగుళ్ళి ఉషారాణి, ఎంపీపీ కుమారి, వైస్ ఎంపీపీ కనకాలమ్మ, కొట్టగుళ్ళి సుబ్బారావులు,భూరెడ్డి రాముడు,నాగేశ్వరావు, గ్రామపెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-నక్కపల్లి: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలు కేంద్రంగా ఈనెల మూడు నుండి ప్రారంభం కానున్న పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఛీఫ్ సూపరింటెండెంట్ రాణీలలిత పరీక్షావిభాగాధిపతి బి.సత్తిబాబు తెలియజేశారు. పరీక్షలకు హాజరవుతున్న పలు పాఠశాలల విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామన్నారు. వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. పాఠశాల ఆవరణ చుట్టూ 144 సెక్షను విధిస్తున్నట్లు తెలిపారు. పటిష్టమైన పోలీసు బందోబస్తు నడుమ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 3 నుండి 18 వరకు పరీక్షలు జరుగుతాయని, ఉదయం గం 9-30 నుండి 12-45 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు అందరూ పరీక్షా సమయంకంటే కనీసం అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. నిర్ణీత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించే ప్రసక్తి లేదన్నారు. నక్కపల్లి హైస్కూలు కేంద్రంలో రెగ్యులర్ విద్యార్థులు 210 ప్రైవేటు విద్యార్థులు 47 వెరశి 257 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు.

చెట్టు ఎంత ఎత్తు ఎదిగిన వేరులే కీలకం...

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ నరవ చెట్టు ఎంత ఎత్తుకు ఎదిగిన వేరులే కీలకమని అలాగే పిల్లల ఎదుగుదలకు, వారి అభివృద్ధికి కీలకం తల్లిదండ్రులు, గురువులేనని ప్రముఖ అంతర్జాతీయ లైఫ్ స్కిల్స్‌కోచ్ వేణుగోపాల్ లక్ష్మీపురం అన్నారు. బెహరా విద్యాసంస్థల ఎండీ డా. బెహరా చైతన్య అధ్వర్యంలో బెహరా కళాశాలలో ఏర్పాటు చేసిన పిల్లల పట్ల తల్లిదండ్రుల బాధ్యత అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పిల్లల లక్ష్యాన్ని సాధించడంలో తల్లిదండ్రుల పాత్ర ఏవిధంగా ఉండాలి అనే అంశాలపై వేణుగోపాల్ మోటివేషన్ చేశారు. పిల్లలతొ తల్లితండ్రులు ఎట్లా నడుచుకోవాలి, పిల్లల ఆలోచనల పట్ల తల్లితండ్రుల తీర్పు ఎలా ఉండాలి, పిల్లల వద్ద తల్లితండ్రుల ప్రవర్తన ఏవిధంగా ఉండాలి అనే అంశాలపై ఆయన వివరించారు. ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన 700 మంది తల్లిదండ్రులను ఒక దగ్గరకు చేర్చిన ఎండీ బెహరా చైతన్య కు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమం అనంతరం మోటివేటర్ లక్ష్మీపురం వేణుగోపాల్ ను తల్లిదండ్రుల సమక్షంలో సన్మానించారు. కార్యక్రమంలో

వైద్య శిబిరంపై ఉద్యోగుల పెదవి విరుపు

తూతూ మంత్రంగా వైద్య పరీక్షలు

విశాలాంధ్ర బ్యూరో-ఏఎస్ఆర్ జిల్లా : ప్రభుత్వ ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అంటూ జిల్లా అధికార యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంపై ప్రభుత్వ ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓవైపు శనివారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని జిల్లా అధికారులు గొప్పలు చెబుతుంటే వాస్తవానికి తూతూ మంత్రంగా వైద్యపరీక్షలు ఉద్యోగులకు నిర్వహించారని అక్కడ ఉద్యోగులు మండిపడ్డారు. కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపుమేరకు జిల్లాలోని పలుచోట్ల నుంచి ఉద్యోగులు విధుల నుంచి సమయం కేటాయించుకొని ఎంతో దూరం నుంచి వచ్చినప్పటికీ వైద్య శిబిరంలో సిబ్బంది సరైన వైద్య పరీక్షలు చేయలేదని శిబిరానికి వచ్చిన వారు ఆరోపించారు. మరోవైపు వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని జిల్లా అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. విశాఖలోని గాయిత్రి విద్యా పరిషత్ ఆసుపత్రి, డిగ్రీ కళాశాల, పిజి వైద్యకళాశాల (అటానమస్) శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో బిపి, షుగర్, కంటి పరీక్షలు, ఇసిజి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. కలెక్టరేట్‌లో ఉన్న వివిద విభాగాల తో పాటు, ఐటిడిఏ, వివిధ శాఖల నుండి అధికారులు, సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. 334 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు చేశామని చెప్పారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కలెక్టర్ సుమిత్ కుమార్

ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

విశాలాంధ్ర-పెందుర్తి: పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని విరాట్ నగర్ కు చెందిన రాయి భూమిక అనే ఇంటర్ విద్యార్థిని గత నెల 29 నుండి అదృ శ్యమైనట్లు పోలీసులు తెలిపారు. 28న ఇంటర్ పరీక్షలు రాసి ఇంటికి వచ్చిన భూమిక 29న ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేనట్లు ఆమె తల్లి ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. విద్యార్థిని భూమిక ఆచూకీ తెలిసినవారు 9440796039, 9908166714 నెంబర్లకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే భూమిక తల్లి ధనలక్ష్మి 8008842857 నెంబరుకు సమాచారం అందించవచ్చునని పోలీ సులు వెల్లడించారు.

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA invites the following Tender on 'e'-Procurement Platform

Sl. No.	Tender Notice Nos.	ECV in Rs.	Last Date & Time
1	47/2022-23/CE/EE-VI/VMRDA, Dt. 01-04-2023 (5th call)	1,48,03,507.00	10-04-2023 by 3.30 PM
2	68/2022-23/SE/EE-V/VMRDA, Dt. 29-03-2023 (3rd call)	1,15,50,852.00	15-04-2023 by 3.30 PM
3	01/2023-24/EE-VIII (Ele)/VMRDA, Dt. 01-04-2023	1,95,300.00	15-04-2023 by 3.30 PM
4	02/2023-24/EE-VIII (Ele)/VMRDA, Dt. 01-04-2023	9,19,896.00	17-04-2023 by 3.30 PM

For details Logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ఆసరా'తో మహిళలకు ఆర్థిక భరోసా

మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: వైయస్సార్ ఆసరా పథకం మహిళల్లో ఆర్థిక భరోసా కల్పించిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. తాను అధికారంలోకి వస్తే డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలు తిరిగి చెల్లిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన వెంటనే వైయస్సార్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టి ఇప్పటివరకు మూడు విడతల్లో రుణాలు తిరిగి చెల్లిస్తూ వచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని ఆయన చెప్పారు. అనకాపల్లి మండలంలో మూడవ విడత ఆసరా పథకం అమలులో భాగంగా సుమారు 19 వేల మంది మహిళలకు 13.92 కోట్ల రూపాయల విడుదలచేసే కార్యక్రమం శనివారం తుమ్మపాలలో ఘనంగా జరి గింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 78 మంది లక్షల మహిళలకు 6,500 కోట్ల డ్వాక్రా రుణాలను తిరిగి చెల్లించి మహిళలకు జగన్మోహన్ రెడ్డి ఎంతో మేలు చేశారని చెప్పారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని మహిళలను నమ్మించి మోసం చేశాడని మంత్రి అమర్నాథ్ విమర్శించారు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీ చేస్తామని చెప్పలేదని బుకాయించి మహిళలను నిలువునా ముంచాడని ఆయన అన్నారు. నాడు నేడు పథకం కింద పాఠశాలలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి అన్ని వర్గాల వారికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేలు చేకూర్చుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో విద్య ,వైద్య రంగాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ప్రపంచ బ్యాంకు అధికారులు కొనియాడిన విషయాన్ని మంత్రి అమర్నాథ్ ఈ సందర్భంగా సభికులకు వివరించారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా 65 లక్షల మందికి పెన్షన్ లు అందజేస్తున్నామని ఆయన చెప్పారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆసరా పథకం కింద మంజూరైన 13.92 రెండు కోట్ల రూపాయల చెక్కును మంత్రి అమర్నాథ్ అందజేశారు. సమావేశంలోఎంపీపీ గొర్లి సూరిబాబు ,వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బిసెట్టి వరాహ సత్యవతి, డాక్టర్ రామ్మూర్తి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు జోసెఫ్, పార్టీ అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు విల్లూరి సూర్యకుమారి, సర్పంచ్ పెంటయ్య నాయుడు పాల్గొన్నారు.

ఉక్కు ఉద్యమం 700 రోజులైన సందర్భంగా అఖిలపక్ష కార్మిక సంఘాల నిరసన

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అంటూ విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉద్యమం 700 రోజులైన సందర్భంగా మద్దతుగా అఖిలపక్ష కార్మిక సంఘాలు నిరసన మద్దుతు తెలిపాయి. జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కొడుగంటి గోవిందరావు విగ్రహం వద్ద జరిగిన నిరసన లో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను విన్నాడాలని విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉద్యమం పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని ప్రైవేటుపరం కాకుండా కాపాడు కుంటామని విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులు చేస్తున్న పోరాటానికి అఖిలపక్ష కార్మిక సంఘాలు పూర్తి అండదండలిస్తుందని వారు అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం బడా పారిశ్రామిక వేత్తలకి ఈ దేశ సంపద మొత్తాన్ని కూడా దోచిపెడుతున్నారని మండిపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాన్ ను ప్రైవేటుపరం కాకుండా ఐదు కోట్ల ఆంధ్ర ప్రజలందరూ ఒక తాటి మీదకు వచ్చి పోరాటాన్ని చేసి బిజెపి మెడలు వంచాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఏసుదాసు, కోన లక్ష్మణ, వైస్ భద్రం, శ్రీరామ దాస్ అబ్బులు, ఆలం శంకర్ , బందారు వెంకటేష్, సిపిఐ జిల్లా జిల్లా నాయకులు రాజన్న దొరబాబు, సీఐటీయూ జిల్లా నాయకులు కోటిశ్వరరావు,శంకర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐ. ఆర్. గంగాధర్, నూక అప్పారావు, సిపిఎం.ఎమ్. ఎల్ నాయకులు పి. ఎస్. అజయ్ కుమార్, సిపిఎం నాయకులు బాలకృష్ణ, ఏఐటీయూసీఆటో సంఘం నాయకులు కొలుసు. రాంబాబు, చల్ల. నాయుడు బోడి. సన్యాసిరావు, ఓనవి. హరి ,శ్రీ రామ్, గనిశెట్టి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

11వ వేతన ఒప్పందం చర్చలకు క్వారీ, క్రషర్స్ యాజమాన్యాలు తక్షణమే రావాలి

విశాలాంధ్ర-అనకాపల్లి: మార్చి రెండో తేదీ నాటికి పదవ వేతన ఒప్పందం గడువు ముగిసిందని, 11వ వేతన ఒప్పందం చర్చలకు క్వారీ, క్రషర్స్ యాజమాన్యాలు తక్షణమే రావాలని ఏఐఎఫ్‌టియు జిల్లా నాయకులు కోన మోహన్ డిమాండ్ చేశారు. బవులవాడ గ్రామంలోని, డ్రిల్లర్స్ కోలనీలో, జిల్లా క్వారీ, క్రషర్స్ కార్మిక సంఘం కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా కోన మోహన్ మాట్లాడుతూ కంప్రెషర్,క్రషర్ కార్మికుల కూలీ రేట్లు పెంచాలని,కనీన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,11వ వేతన ఒప్పందం చర్చలకు రావాలని నోటీసులిచ్చి నెల రోజులు గడుస్తున్నా స్పందించక పోవడం దారుణమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో క్వారీ, క్రషర్స్ పరిశ్రమలో సంక్షోభం నెలకొందని, కార్మికుల ఉపాధి తీవ్రంగా దెబ్బతిన్నదని,ఈ పరిస్థితుల్ని సాకుగా చూపించి కార్మికుల వేతనాలను, కూలీ రేట్లను దిగజార్చే యాజమాన్యాల మోసపూరిత విధానాల పై క్వారీ, క్రషర్స్ కార్మికులంతా ఐక్యంగా పోరాడాలన్నారు.వేలాదిమంది ఉపాధి పొందుతున్న క్వారీ పరిశ్రమను దెబ్బతీస్తున్న పాలకుల విధానాల ను వ్యతిరేకించాలన్నారు.యాజమాన్యాలు 15రోజుల్లోగా చర్చలకు రాకపోతే, ఆందోళనలు చేపట్టేందుకు కార్మికులంతా సిద్ధం కావాలన్నారు. సమావేశంలో సంఘం నాయకులు శానాపతి సూర్యారావు, దాడి.జగ్గారావు, ఎస్.అప్పలనాయుడు, ఎ.సుభాష్, సిహెచ్.రమేష్, పుల్లేటి శ్రీను, పాల్గొన్నారు.

ఘనంగా వేగిపరమేశ్వర రావు జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ 96వవార్డు టీడీపీ అధ్యక్షులు వేగి పరమేశ్వరరావు 53వ జన్మదిన వేడుకలు అభిమానుల నడుమ వైభవంగా జరిగాయి. తనయుడు వేగి వినయ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని గజమాలతో సత్కరించారు. అనంతరం పరమేశ్వరరావు కేకు కట్‌చేసి అభిమానులకు తినిపించారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, గౌరీ సంఘం అధినేత బుద్ధ శివాజీ, మాడుగుల నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి పివిజిఆర్ కుమార్, జివిఎంసి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్ శానాపతి శంకర్రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేగి దివాకర్, మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు, విశాఖనగర ఉపాధ్యక్షుడు అవగడ్డఅప్పల నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కరకదేముడు, సర్పంచులు, ఎంపీటీసీలు, టిడిపి నాయకులు శరగడం రామచంద్ర రావు, శరగడం బుజ్జి, రాము, శంకర్రావు కార్యకర్తలు, అభిమానులు, వార్డు కమిటీ సభ్యులు తరలివచ్చి పరమేశ్వర్రావుకు జన్మదినశుభాకాంక్షలు తెలియచేసారు.

ప్రోటోకాల్ ను పక్కనపెట్టి.. ఆశీలు పాట నిర్వహించి.



లంబసింగి సర్పంచ్ శాంతి కుమారి

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రోటోకాల్ ను పక్కనపెట్టి.. ఆశీలు పాట నిర్వహించి పంచాయతీ కార్యదర్శి గోవిందరావు ప్రజాప్రతినిధులను అవమానపరిచారని లంబసింగి సర్పంచ్ కొర్ర శాంతి కుమారి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ పర్యాటక ప్రాంతమైన ఆంధ్ర కశ్మీర్ లంబసింగి పంచాయతీలో కార్యదర్శి గోవిందరావు తన ఇష్టారీతిన నిర్ణయాలు తీసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఇందులో భాగంగానే మార్చి 31న మండలంలోని వివిధ పంచాయతీలలో నిర్వహించ తలపెట్టిన వారపు సంత ఆశీలు పాట మన్యం బంద్ కారణంగా వాయిదా పడినప్పటికీ లంబసింగి పంచాయతీ కేంద్రంలో మాత్రం ప్రజా ప్రతినిధులమైన తమకు మాట మాత్రం కూడా చెప్పకుండా పంచాయతీ కార్యదర్శి గోవిందరావు ఆశీలు పాట నిర్వహించారని, ఈ నిర్ణయం ప్రోటోకాల్ కే కాక, బంద్ కారణంగా ప్రజలు రారని తెలిసినప్పటికీ సొంత నిర్ణయాలతో పంచాయతీ అభివృద్ధికి నష్టం వాటిల్లేలా ఆశీలు పాట నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ఇటువంటి తప్పుడు నిర్ణయాల వలన ప్రజాప్రతినిధులమైన తమకు అవమానంగా ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సొంత నిర్ణయాలకు తావు లేకుండా ప్రజాభీష్టం మేరకు ఆశీలు పాటను తిరిగి నిర్వహించేందుకు పంచాయతీ కార్యదర్శి చర్యలు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

క్షేత్ర స్థాయి పర్యటనలో ఐ.ఎఫ్.ఎస్ అభ్యర్థులు

విశాలాంధ్ర-కురుపాం: 2022 ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐ.ఎఫ్.ఎస్) బ్యాచ్ కు చెందిన అభ్యర్థులు పూసపాటి సాహిత్య (విశాఖ పట్నం), దుబ్బాడ ఎస్.వి.అశోక్ (కాకినాడ) ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐ.ఎఫ్.ఎస్) చెందిన అభ్యర్థులు క్షేత్ర స్థాయి శిక్షణా కార్యక్రమంలో భాగంగా గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల్లో పర్యటించారు. గుమ్మ లక్ష్మీ పురం గోరటి స్వయం సహాయక సంఘాలు నిర్వహిస్తున్న కార్యకలాపాలను పరిశీలించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు తాము చేపడుతున్న కార్యకలాపాలను వివరించారు. ఇరిడిలో రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు కేంద్రం అందిస్తున్న వివరాలను సిబ్బంది తెలిపారు.

నాణ్యమైన పండ్ల ఉత్పత్తికి రైతులు సహకరించాలి

జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకరరావు

విశాలాంధ్ర-కె.కోటపాడు : ఉద్యానవన శాఖ అధికారుల సూచనలతో రైతులు నాణ్యమైన పండ్ల ఉత్పత్తి చేపట్టి అధిక లాభాలు పొంద వచ్చునని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జి ప్రభాకర్‌రావు తెలిపారు. శనివారం కింతాడ గ్రామంలో మామిడి రైతులతో సమావేశమై పండ్లకు రక్షణ కలిగించే కాగితపు సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పండ్లతోటల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నిమ్మ కాయ పరిమాణంలో ఉన్న మామిడికాయలను ఎంపిక చేసుకుని ఫ్రూట్ కవర్లు తొడగాలన్నారు. కాయలకు ఎటువంటి తెగుళ్ళ సోకకుండా మంచి నాణ్యమైన పండ్ల దిగుబడికి ఈ సంచులు తోడ్పడతాయన్నారు. ఈ విధంగా మగ్గిన పండ్లకు మార్కెట్లో మంచి ధర పలుకుతుందన్నారు. ప్రస్తుతం రైతులు కాయ రంగు పెంచేందుకు రకరకాల కార్బైడ్ రసాయనాలు వాడుతున్నారని వాటి వల్ల ప్రజలకు ఎంతో హాని కలుగుతుందన్నారు. జిల్లాలో 400 మంది రైతులను ఎంపిక చేసి రెండు వందల ఎకరాల్లో ప్రయోగాత్మకంగా కాగితపు సంచులను పంపిణీ చేపడుతున్నామన్నారు. ఒక్కో కవరు రెండు రూపాయల 50 పైసలు కాగా 50శాతం సబ్సిడీతో అందిస్తున్నామన్నారు. మామిడిపండ్లకే కాక జామ, బొప్పాయి పంటలకు కూడా ఈ కవర్లు వాడవచ్చునని అన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు కిరణమయి, గణేష్, స్థానిక వ్యవసాయ అధికారి సోమశేఖర్, సర్పంచ్ బండారు ముత్యాల నాయుడు , ఉద్యానవన శాఖ సహాయకులు పాల్గొన్నారు.

5న చలో డిల్లీ : జయప్రదానికి సిటూ పిలుపు



విశాలాంధ్ర-నాతవరం: ఏప్రిల్ 5న జరిగే చలో డిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపి బిల్డింగ్ ఆదర్ కన్‌స్ట్రక్షన్ వర్క్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి అడిగర్ల రాజు పిలుపునిచ్చారు. శనివారం నాతవరం, చమ్మచింత భవన నిర్మాణ కార్మిక సంఘాల సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంకు హాజరైన అడిగర్ల రాజు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చట్టాన్ని బిజేపి రద్దు చేయడానికి నిర్ణయించుకుందన్నారు. ప్రభుత్వరంగం పరిశ్రమలను ప్రైవేటీ కరిస్తున్నారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని, జిఎస్టీని విధించి సామాన్యులు బతికే పరిస్థితి లేకుండా చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి భవన నిర్మాణ కార్మికలకు సంక్షేమ పథకాలు నిలిపివేసి, బోర్డు కార్మికుల డబ్బులను దారిమళ్లించిందన్నారు. ఇది సంక్షేమ బోర్డు చట్టానికి విరుద్ధమన్నారు. కావున ఛలో డిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చమ్మచింత భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రెసిడెంట్ అప్పన రమణ, కృష్ణ, సత్తిబాబు, నాతవరం భవన నిర్మాణ సంఘం నాయకులు కోటి, మల్లియ్యా, గోపి తదితర్లు పాల్గొన్నారు.

పది పరీక్షలకు మూడు కేంద్రాలు

విశాలాంధ్ర-మాకవరపాలెం: ఈనెల 3 నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు మూడు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖాధికారి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు ప్రభుత్వ, ఒక ప్రైవేటు ఉన్నత పాఠశాలలో చదువుతున్న 820 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు.

లోతుగెడ్డ జంక్షన్ ఆశీలు పాట కైవసం చేసుకున్న కృష్ణ

ఎంపీడీవో సీతయ్య

విశాలాంధ్ర-చింతపల్లి: మండలంలోని లోతుగెడ్డ జంక్షన్ వారపు సంత ఆశీలు పాటను పెద్దగెడ్డ గ్రామానికి చెందిన గేమ్మెల కృష్ణ కైవసం చేసుకున్నాడని ఎంపీడీవో లాలం సీతయ్య అన్నారు. ఆ పంచాయతీ సర్పంచ్ సమిడి గోపాల్, కార్యదర్శి కె పూర్ణచంద్రరావు, ఈవోపీఆర్డి కే శ్రీనివాస్‌ల సమక్షంలో నిర్వహించిన ఆశీలు పాటకు ఇరువురు పోటీపడగా పంచాయతీ వారి పాట రూ.45 వేలుగా నిర్ణయించడంతో పోటీదారులు ఇరువురు ఆశీలు పాటను దక్కించుకునేందుకు పోటీపడ్డారు. దీంతో సమయం మించి పోయేటప్పటికి గేమ్మెల కృష్ణ రూ.50 వేలకు పాటను కైవసం చేసుకున్నాడు. దీంతో ఎంపీడీవో సీతయ్య, ఈఓపిఆర్డి శ్రీనివాస్, సర్పంచ్ గోపాల్, కార్యదర్శి పూర్ణచంద్రరావు చేతులమీదుగా కృష్ణకు ఆశీలు పాట ధ్రువపత్రం అందజేశారు.

ల్యుమినస్ పవర్ టెక్నాలజీస్

ఐకాన్, హైకెపాసిటీ ఇన్వెర్టర్ శ్రేణి విడుదల

విశాలాంధ్ర-విశాఖ సిటీ: పవర్ బ్యాకప్, రెసిడెన్షియల్ సోలార్ స్పేస్‌లో నమ్మకమైన బ్రాండ్ ల్యుమినస్ పవర్ టెక్నాలజీస్ సరికొత్త శ్రేణి ఫ్యూచరిస్టిక్ ఉత్పత్తులను రాబోయే వేసవి కోసం విడుదల చేసింది. స్మార్ట్, సేఫ్, ఇంధన సామర్థ్యం కలిగిన సస్టెయినబల్ ఉత్పత్తులతో వినియోగదారులను ఆనంద పరచాలనే కంపెనీ నిరంతర ప్రయత్నాలలో భాగంగా ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ల్యుమినస్ పవర్ టెక్నాలజీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్-మాన్యుఫాక్చరింగ్ అండ్ గ్లోబల్ సప్లయ్ చైన్ రాజీవ్ గంజూ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా పవర్ బ్యాకప్ పరిష్కారాలను ల్యుమినస్ అందిస్తుందన్నారు. దాదాపు 100 మిలియన్ కుటుంబాలు మా ఉత్పత్తులను విని యోగిస్తున్నాయన్నారు. ఈ సీజన్‌లో సైతం మా వినియోగదారులను ఆకట్టుకు నేందుకు మా తాజా శ్రేణి పవర్ బ్యాకప్ ఉత్పత్తులు - ఐకాన్ శ్రేణి, హై కెపాసిటీ ఇన్వర్టర్ శ్రేణిని వ్యూహాత్మకంగా గృహ, వాణిజ్య విభాగాల అవసరాలను తీర్చేం దుకు అందిస్తున్నామని వివరించారు. ల్యుమినస్ ల్యుమినస్ పవర్ టెక్నాలజీస్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ ప్రీతి బజాజ్ మాట్లాడుతూ రాబోయే మూడు సంవత్సరాలలో 12-15 శాతం వృద్ధి సాధించడాన్ని లక్ష్యంగా చేసుకున్నామన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమమే లక్ష్యం

నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రామకృష్ణ, లోవ

విశాలాంధ్ర-చింతపల్లి : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు దూరి రామకృష్ణ అన్నారు. ప్రతినెల ఒకటో తారీఖున సమావేశం అయ్యే శ్రీ వినాయక భవన నిర్మాణ కార్మికుల సంఘం నూతన కమిటీ ఎన్నిక నిర్వహించింది. నూతన అధ్యక్షులుగా దూరి రామ కృష్ణ, ఉపాధ్య క్షులుగా సిరిసిపల్లి లోవలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా బండారు మణికంఠ, గౌరవ అధ్యక్షులుగా సిరసపల్లి పాపారావు, గోకాడ సత్యనారాయణ, కలిసేట్టి చిన్నబ్బాయి, గద్దం చిన్నారి, కోశాధికారిగా నల్లల అప్పారావు, అయ్యంకల చిన్నరాజు, జాయింట్ సెక్రటరీలుగా పడిమి శివ శంకరు, మామిడి చిన్నతల్లి లను ఎన్నుకున్నారు. సభ్యులుగా మాతే లక్ష్మణ రావు, మాదాబత్తుల శేఖర్, తగరంపూడి తాతారావు, కర్రీ ముత్యాలరావు, పాంగి బలబద్రం, సిరిసిపల్లి అచ్చిబాబు, సిరికట్ల ధారబాబు, కదుపు నాగేశ్వరరావు, నల్ల శ్రీను, బట్ట వరలక్ష్మి, ఎస్.కె సెంటమ్మ లను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా నియమితులైన రామకృష్ణ, లోవ లు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమనిధి ఉండేదని తద్వారా కార్మికులకు సకాలంలో ఆ నిధులు ఉపయోగపడేవన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి తమ సంక్షేమనిధి నుండి కార్మికులకు ఒక్క పైసా ఉపయోగపడకపోగా, తమ సంక్షేమ నిధిలోని సొమ్ము సుమారు ఎనిమిది వందల కోట్ల రూపాయలను ఈ ప్రభుత్వం ఇతర సంక్షేమ పథకాలకు మళ్ళించిందని ఆరోపించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

రెండు బుల్లెట్ బైక్‌లు చోరీ

విశాలాంధ్ర-కే కోటపాడు : ఈ మండలం చౌడువాడ గ్రామంలో శనివారం రాత్రి రెండు బుల్లెట్ మోటారు సైకిళ్లను దొంగలు ఎత్తుకెళ్లారు. స్థానిక పాత్రికేయుడు శిలపరశెట్టి వెంకటరావుకు చెందిన బుల్లెట్ బండి , అక్కడకు దగ్గర్లో ఉన్న లావేటి రా జు ఇంటి వద్ద ఉంచిన మరొక బుల్లెట్ బండిని కూడా దొంగలు ఎత్తుకెళ్లడంతో గ్రామంలో కలకలం రేగింది. వీటిని కొద్ది దూరంలో నిర్మానుష్య ప్రదేశం వరకు నడిపించుకుని వెళ్లి నెంబర్ ప్లేట్లను విరగ్గొట్టి అక్కడ నుంచి పరారయ్యారు. స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ధనుంజయ తెలిపారు.

మహిళల జీవితంలో భాగమైన జగన్ పథకాలు



విశాలాంధ్ర-రాజవొమ్మంగి: రాజవొమ్మంగి జిల్లాపరిషత్ హైస్కూల్‌లో శనివారం స్థానిక ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి డ్వాక్ర మహిళలకు ఆసరా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ జగనన్న ఎలక్షన్‌లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాడని, ఆడపిల్ల కడుపున పడ గానే జగనన్న పథకాలు మొదలవుతున్నాయని, మొదట్లో పౌష్టికాహారం, అమ్మవడి, విద్యదీవెన, వసతి దీవెన, చేయూత, చివరిగా పెంక్షన్ లు అందు తున్నాయని, ఈ విధంగా ప్రతి మహిళ జీవితంలో జగన్ పథకం భాగమైందని తెలిపారు. అలాగే రైతులకు రైతు భరోసా, కొండపోడు పట్టాలు అందించారని తెలిపారు, తమ నియోజకవర్గంలో ఆరోగ్యం బాగోలేనివారు ఎవరైనా తమని సంప్రదించాలని, ఆరోగ్యశ్రీలో చక్కని వైద్యం చేయిస్తామని, ఆరోగ్యశ్రీ లేనివారికి సిఎం రిలీఫ్ పండ్ నుండి నిధులు అందిస్తామని తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సింగిరెడ్డి రామకృష్ణ, ఎంపిపి గోము వెంకటలక్ష్మీ, జెడ్పిటిసి వడుగుల జ్యోతి,సర్పంచులు మురళికృష్ణ, దాసరి నాగేశ్వరావు, చీడి శివ, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటా బియ్యం అందలేదని లబ్ధిదారుల ఆందోళన

విశాలాంధ్ర-ఎటపాక: మండలంలోని గన్నవరం పంచాయతీలో గత నెల ప్రజా పంపిణీ బియ్యం అందలేదని సచివాలయం ఎదుట గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. గత నెల అందవాల్సిన బియ్యం మార్చి 31లోపు అందిస్తామని అధికారులు చెప్పినప్పటికీ బియ్యం అందక పోవడం తో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ భద్రమ్మ, ఉపసర్పంచ్ కందుకూరి స్వర్ణ ఆరోపించారు. మాన్యూల్ పద్ధతిలో ఇస్తున్నప్పటికి స్థానిక అధికారులు రికార్డుల్లో నమోదుచేసుకున్నప్పటికీ క్షేత్రస్తాయిలో లబ్ధిదారులకు బియ్యం అందని పరిస్థితి నెలకుందాన్నారు. బియ్యం పంపిణి కాకా లబ్ధిదారు లు తీవ్ర అవస్థలు పడుతున్నారని,సర్పంచ్, ఉపసర్పంచ్ పేర్కొన్నారు. దీనిపై అధికారులు విచారణ జరిపి మర్చి నెలకు సంబందించిన కోట బియ్యన్ని నిరుపేదలకు అందించాలే చర్యలు తీసుకోవాలని కోరారు.

నిరుపేద మహిళకు రూ.30వేల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మాకవరపాలెం: అనారోగ్యంతో మంచానికే పరిమితమైన నిరుపేద మహిళకు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర తన సొంత నిధులు రూ.30వేల చెక్కును జనసేన తరపున శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడు తూ మాకవరపాలెం మండలం జి.కోడూరుకు చెందిన మళ్ల నాగమణి నిరుపేద మహిళ. ఆమె కుమారుడు గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడని, దీంతో నాగమణి తన కుమారుడికి కిడ్ని కూడా ఇచ్చిం దని, అయినా కొడుకు మరణించాడన్నారు. కొడుకు మరణాంతరం నాగమణి కూడా మంచాన పడిందని, కనీసం మందులు కొనుక్కోలేక, తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్న ఆమెకు రూ.30వేల చెక్కును అందజేశా మన్నారు. నిరుపేదలకు జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, మాకవరపాలెం నాయకులు రమణరాజు, ఎస్ఎస్.కుమార్, కర్రి సురేష్, కర్రి సంతోష్, జనసేన ఎంపిటిసి అభ్యర్థి సేనాపతి శేషు, జ్యోతి శ్రీను, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

పెంటమాంబ జాతర ఆహ్వాన పత్రిక విడుదల

విశాలాంధ్ర-పెదగంట్యాద: నెల్లిముక్కు గ్రామ పంచాయతీ 14 గ్రామాల ఆరాధ్య దేవత శ్రీశ్రీ పెంటమాంబ జాతర ఆహ్వాన పత్రికను శనివారం ఆలయ ఆలయ ప్రాంగణంలో గ్రామ పెద్దలు, గుడి కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి అమ్మవారి ఉత్సవ పత్రికను విడుదల చేశారు. శ్రీ పెంట మాంబా జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ అమ్మవారు ఎంతో మహిమగలదని ఇక్కడ అమ్మవారిని దర్శించుకుని కోరుకుంటే ఎటు వంటి కోరికలైనా సిద్ధిస్తుందని ఇక్కడి ప్రజలు విశ్వసిస్తారన్నారు. గత నెల 29 నుండి 18వ తేదీ వరకు జరిగే నెల్లిముక్కు గ్రామ పంచాయతీ, పెదగంట్యాడ పునరావసకాలనీ ప్రజల ఆరాధ్యదేవతల వార్షిక మహోత్స వాలు ఘటాల ఊరేగింపుతో ప్రారంభమవుతాయని, అప్పటినుండి 18 తేదీ అమ్మ వారి మారువారం పండగతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ నెల 10న శ్రీ పెంటమాంబ అమ్మవారి అనుపు కార్యక్రమం జరుగుతుందని అందులో భాగంగా అమ్మవారికి తెల్లవారుజామున ఒంటిగంట నుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, అలాగే తెల్లవారుజాము 4గంటల నుండి భక్తులకు అమ్మ వారి దర్శన కార్యక్రమం తొమ్మిది గంటలకు దేవి హోమం 11 గంటలకు పూర్ణాహుతి వంటి ఎన్నో విశిష్ట పూజా కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటుచేస్తామని, అలాగే ముఖ్యంగా ఆలయానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా మాస్కులు ధరించి రావాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది. కార్యక్రమంలో పెద్దలు గొందేశి సత్యారావు గొందేశి మహేశ్వరరెడ్డి, పులి రమణారెడ్డి, గొందేశి అప్పలరెడ్డి, పులి రాజా, యేల్లేటి శ్రీనివాసరావు, పిట్ట సత్యనారాయణ రెడ్డి, నామాల పెంటయ్య, రామిరెడ్డి, ముద్దుర్తి శ్రీరామమూర్తి, చప్పిడి నాగరాజు, కోన అప్పలరాజు, నిలాపు అప్పన్న, సోమిరెడ్డి, పరదేసి, పాల అప్పలరెడ్డి, సుమన్ పాల్గొన్నారు.

11వ రోజుకు చేరిన పవనన్న ప్రజా బాట....

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో చేపడుతున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం శనివారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధానంగా 36వ వార్డులోని పలు ప్రాంతాలలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీకి రోజురోజుకు మరింత ఆదరణ పెరుగుతుందని చెప్పారు. క్షేత్రసాయిలో మరింతగా బలపడుతుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తాదని వెల్లడించారు. భవిష్యత్తులో ఇతర పార్టీల నుంచి జనసేనకు వలసలు మరింతగా పెరిగే అవకాశం ఉందని స్పష్టం చేశారు.నియోజకవర్గంలో ప్రతిచోట ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. సత్య పోలమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అన్నవితరణ.. దక్షిణ నియోజకవర్గం పరిధి 36వ వార్డు లో శ్రీ సత్య పోలమాంబ అమ్మవారిని డాక్టర్ కందుల నాగరాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన నాయకులులలిత, ఇంటి శ్రీను,తెలుగు అర్జున్, రామకృష్ణ, శ్రీను, రాజేశ్వరి, వెంకటి, మణి, కందుల బద్రీనాథ్, కందుల కేదార్నాథ్‌తో పాటు పలువురు జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

3వ విడత వైయస్సార్ ఆసరాలో ముత్తంశెట్టి

విశాలాంధ్ర-ఆనందపురం: ఆనందపురం మండలంలో 3వ విడత ఆసరా కార్యక్రమం ఘనంగా చేపట్టారు. అనంతరం డ్వాక్రా మహిళలు ఏర్పాటుచేసిన గ్రామీణ ప్రాంతపు నిత్యవసర వస్తువుల స్టాల్ లను పర్యవేక్షించడం చేసారు. కార్యక్రమంలో బాగంగా అవంతి జ్యోతి ప్రజ్వలన చేసారు. కార్యక్రమానుద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లా డుతూ అభివృద్ధి అంటే పెద్ద పెద్ద బిల్డింగ్ లు కాదు పేదవాడికి పిడికెడు అన్నం పెట్టలేని అభివృద్ధి అసలు అభివృద్దే కాదు పేద మధ్య తరగతి వాడికి కావాల్సి నవి గూడు కూడు వైద్యం కూడు అనేది సంక్షేమ పథకాలు అమలు తో గూడు అనేది జగనన్న కోలనీతో వైద్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో జగనన్న అందిస్తున్నారని మాటలతో కోటలు కట్టడం జగనన్న కు రాదని చేతలతో చేసి చూపించడమే ఆయనకు తెలుసని పాదయాత్ర లో ఇచ్చిన హామీలకు గానూ అది చేసి చూపారని గత ప్రభుత్వాలు ఎలక్షన్ కు ముందు ఉండే హామీలు గెలిచాక ఉండేవి కాదని వైసిపి ఓట్లు ఎలక్షన్ కోసం పని చేసే పార్టీ కాదు అని ప్రజలకు మంచి చేయడానికి ఆయన పా రమారమి 350 కోట్లు ఖర్చు జరిగిందని రాబోయే ఎన్నికల్లో వైసిపి గెలవడం తథ్యమని మీరంతా ఆయన వెంట నిలిచి మీ మహిళలకు అందించిన సంక్షేమ పథకాలు అమలు దృష్టి లో ఉంచుకుని ఓటుతో దీవించి ముఖ్యమంత్రి ని చేయాలని కోరారు. అనంతరం అవంతి శ్రీనివాసరావు చేతులమీదుగా ఆనంద పురం మండలంలో 1291 సాంఘాలకు 13701 మంది సభ్యులకు 10,45,03,489 కోట్లు చెక్కును అందించడం జరిగింది. కార్యక్రమంలో తాసిల్దార్ లోకవరపు రామారావు, ఎంపిడిఓ అడప లవరాజు, భీమిలి ఇన్చార్జ్ ముత్తంశెట్టి మహేష్, బిఆర్ డిఎ పిడి, వైయస్సార్సీపి మండల అధ్యక్షులు బంక సత్యం జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వైస్ ఎంపీపీలు పాండ్రింకి శ్రీను, బోట్ట ధనలక్ష్మి రామ కృష్ణ, భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్, యలమంచిలి సూర్యనారాయణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ మణిశంకర్ నాయుడు, సర్పంచ్ లంక లావణ్య రాంబాబు, ఎంపిటిసి పల్ల దుర్గ, ఎంపిటి సి లు, సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.

పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- 3 నుండి 18 వరకు పరీక్షలు -63 పరీక్షా కేంద్రాలు

జిల్లా స్థాయి పరిశీలకులు, అదనపు సంచాలకులు ఎ.సుబ్బారెడ్డి



విశాలాంధ్ర-పాడేరు: ఈనెల 3 వ తేదీ నుండి 18 వ తేదీ వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా స్తాయి పరిశీలకులు, మధ్యాహ్నం భోజన పథకం అదనపు సంచాలకులు ఎ.సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలిసి పదిపరీక్షల ఏర్పాట్లపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 63 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా బాలికలు 5105 మంది బాలురు 5870 మంది హాజరవుతున్నారని చెప్పారు. రెగ్యులర్ విద్యార్థలు 10,975 మంది, ప్రైవేటు విద్యార్థులు బాలికలు 278 మంది బాలురు 269 మంది పరీక్షలు రాస్తారని చెప్పారు. ఉదయం 9.30 గంటల నుండి మ.12.45 వరకు పరీక్షలు జరుగుతాయని అన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలియజేసారు. పరీక్షలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. కట్టుదిట్టమైన పోలీస్ భద్రతా చర్యలు ఏర్పాటు చేసామని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్తు, తాగునీటి సదుపాయాలు, వైద్య సేవలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆరు పశ్నాపత్రాలు ఉంటాయని చెప్పారు. సైన్సు పేపరుకు మాత్రం జీవ శాస్త్రానికి, భౌతిక శాస్త్రానికి వేరు వేరుగా జవాబు పత్రాలు రాయాలని అన్నారు. విద్యార్థులు పరీక్షలు రాయడానికి అవసరమై బల్లలను సమకూర్చామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ కె సలీం భాషా తదితరులు పాల్గొన్నారు.

ఒక్క నిమిషం ఆలస్యం అయినా అనుమతి లేదు



చింతపల్లి: రేపటినుండి జరగనున్న పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేశామని మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్ అన్నారు. ఏప్రిల్ 3నుండి రెగ్యులర్ పదవ తరగతి, ఓపెన్ పదవ తరగతి, ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశామని, రెగ్యులర్ పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఉదయం 9:30నుండి మధ్యాహ్నం12:45 వరకు, ఓపెన్ పదవ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు, ఓపెన్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 నుండి సాయం త్రం 5:30 వరకు పరీక్షలు నిర్వహించబడనున్నాయని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తిచేశామన్నారు. ఒక్క నిమిషం ఆలస్యం అయినా నిబంధన అమలులో ఉంటుందని, అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందుగా చేరుకొనే విదంగా సిద్ధపడాలన్నారు. రెగ్యులర్ విద్యార్థుల కొరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల, గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలు పరీక్షా కేంద్రాలుగా కేటాయించామని, పదవ తరగతి పరీక్షలు రాస్తున్న ఓపెన్ విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలు పరీక్షా కేంద్రాలు. ఓపెన్ ఇంటర్మీడియట్ విద్యార్థులకై ప్రభుత్వ జూనియర్ కళాశాల, గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమ పాఠశాలలు పరీక్షా కేంద్రాలుగా కేటాయించారు. మొత్తంగా రెగ్యులర్ పదవ విద్యార్థులు 613 మంది కాగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 160 మంది, గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో 233, అదేవిధంగా గిరిజన సంక్షేమ బాలి కల ఆశ్రమ పాఠశాలలో 220, ఓపెన్ పది విద్యార్థులు 502, ఓపెన్ ఇంట ర్మీడియట్ విద్యార్థులు 456 మంది ఈ ఏడాది పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు.

మిషన్ వాత్సల్య కు దరఖాస్తుల ఆహ్వానం

బీస్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ ఉషారాణి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జిల్లాలో గల అనాథ పిల్లలకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా నెలకు రూ 4వేలు అందించడం జరుగుతుందని, అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు జి. ఉషారాణి ఒక ప్రకటనలో కోరారు. వారి కుటుంబ ఆదాయం సంవత్సరానికి గ్రామీణ ప్రాంతాల్లో 72 వేలు, పట్టణ ప్రాంతాల్లో 96 వేల లోపు ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునేవారు జనన ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డు తల్లి/తండ్రి ఆధార్ కార్డు తల్లి లేదా తండ్రి మరణ ధ్రువీకరణ పత్రం మరణ కారణం గార్డియన్ ఆధార్ కార్డు రేషన్ కార్డు బాలిక బాలుడి కుల ధ్రువీకరణ పత్రం, స్టడీ సర్టిఫికేట్, పాస్పోర్ట్ ఫోటో, ఆదాయ ధ్రువీకరణ బ్యాంకు ఎకౌంటు వివరాలు జత చేయాలన్నారు. తల్లిదండ్రులు లేని అనాథలు, ప్రాణాంతక వ్యాధి తో బాధపడే తల్లిదండ్రులు గలవారు తల్లి లేదా తండ్రి నీ కోల్పోయిన పాక్షిక అనాథలు, విడాకులు తీసుకున్న తల్లిదండ్రులు ఉన్నవారు, ప్రకృతి వైపరీత్యానికి గురైన, యాచకులైన , బాల కార్మికులు బాల్య వివాహం జరిగిన వారు ఇవి బాధిత పీడిత బాలలు దివ్యాంగులకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా ఆర్థిక సహాయం పొందుటకు అర్హులని ఆమె పేర్కొన్నారు. ఇతర వివరములకు దగ్గరలో ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి అంగనవాడీలలో సంప్రదించవలసినదిగా తెలిపారు.

రెవెన్యూ ఉద్యోగ సంఘాలకు ఈర్లె సేవలు మరువలేనివి

ఎమ్మెల్యే ధర్మశ్రీ

విశాలాంధ్ర-చోడవరం: రెవెన్యూ, పంచాయతీ ఉద్యోగ సంఘాలకు ఈర్లె శ్రీరామమూర్తి చేసిన సేవలు మరువలేనివి అని చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ అన్నారు. స్థానిక మాధవ కళ్యాణ మంటపంలో శనివారం ఏర్పాటు చేసిన ఈర్లె శ్రీరామమూర్తి జన్మదిన వేడుకల కు ఎమ్మెల్యే ధర్మశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలకు ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసి ఉద్యోగుల తరపున పోరాడి ఉద్యోగులకు అండగా నిలిచారు అని తెలిపారు. రాజకీయాల్లో మన్నన పొందిన ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవలు అందించిన ఘనత ఈర్లె దే అని తెలియజేశారు. అనంతరం రెవెన్యూ కాలెండర్ ఆవిష్కరించారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాలు, ఇతర ప్రజా ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చోడవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యేడువాక సత్యారావు, ఎం.పి.పి. గాడి కాసమ్మ, బచ్చయ్యపేట జెడ్పీటీసీ దొండ రాంబాబు, మదర్ థెరిసా పారా మెడికల్ కళాశాల డైరెక్టర్ ఏ.వి ఎస్.వి.ప్రసాదరావు, గూనూరు వెంకట సత్యనారాయణ (పెద బాబు) తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-కొయ్యూరు: మండలంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసారు. మండలంలో పది పరీక్షలకు మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. కొయ్యూరు గురుకుల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేంద్రీయ ఆశ్రమ ఉన్నత పాఠశాల కేంద్రాల్లో మండల వ్యాప్తంగా గల 644 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. కొయ్యూరు గురుకుల పాఠశాల కేంద్రానికి ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరావు ఎగ్జామ్ చీఫ్ గా వ్యవహరిస్తుండగా డివో గా డి.బాలమురళీకృష్ణ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రానికి హెచ్ఎం రామారావు సీఎస్ గా వ్యవహరిస్తుండగా డీవో గా పి.అప్పారావు, సి ఏ హెచ్ పాఠశాలలో హెచ్ఎం ఎస్ బి వి మూర్తి సిఎస్ గా డివో గా కె.బాలన్న లను నియమించారు. రాగా మూడు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహణకు ఆయా పాఠశాల ఎగ్జామ్ చీఫ్ లు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లుగా పరీక్షా కేంద్రాల నిర్వాహకులు తెలిపారు.

23 మంది విద్యార్థినిలకు పరీక్ష అట్టల పంపిణీ

మండల విద్యాశాఖ అధికారి వరప్రసాద్

విశాలాంధ్ర-చింతపల్లి: మండలంలోని లంబసింగి ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 23 మంది విద్యార్థిని లకు విజయనగరం జేఎన్ టి యు యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆర్ డి డి వి శివరాం తో కలిసి మండల విద్యాశాఖ అధికారి పనసల బాలవీర వెంకట వరప్రసాద్ అట్టలు పంపిణీ చేశారు. గసాడి వెంకటేశ్వర్లు, కొండమ్మ దంపతుల సొంత నిధులతో 23 మంది విద్యార్థినిలకు ఈనెల 3వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు రాసేందుకు ఇబ్బందులు తలెత్తకుండా పరీక్షకు కావలసిన సామాగ్రి అట్టలు, పెన్సిల్, రబ్బరు, స్కేలు వంటి పరికరాలను కొనుగోలు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ భయాన్ని వీడి పదవ తరగతి పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, విద్యార్థులు ఏ విధమైన మానసిక ఒత్తిడికి లోను కాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలన్నారు. పదవ తరగతి పరీక్షలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ ఎస్ శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అను ఇనిస్టిట్యూట్ లో అరుదైన మెదడు బైపాస్ సర్జరీ విజయవంతం

విశాలాంధ్ర-విశాఖ సిటీ: అను ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూరో అండ్ కార్డియో సైన్సెస్ ఇనిస్టిట్యూట్ వైద్యులు తాజాగా అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తిచేశారు. మోయా మోయా వ్యాధితో పక్షవాతం బారినపడిన బాలుడికి "అను" ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూరో అండ్ కార్డియో సైన్సెస్ ఆస్పత్రి లో అత్యంత అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా వైద్యులు నిర్వహించారు. మోయా మోయా అనే అరుదైన వ్యాధి తో పక్షవాతం బారినపడిన 11 ఏళ్ల బాలుడి మెదడు కు బైపాస్ సర్జరీ నిర్వహించి, అతడిని కోలుకునేలా చేయగలిగారు. ఈ చికిత్సకు సంబంధించిన వివరాలను ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ సందీప్ తలారి వివరించారు. న్యూరో సర్జన్ డాక్టర్ టి.విజయ్ కుమార్, క్రిటికల్ కేర్, అనస్థీషియా నిపుణులు డాక్టర్ కిషోర్, డాక్టర్ ఊర్మిల, డాక్టర్ దివ్య, డాక్టర్ శిరీష సహకారంతో మెదడుకు బైపాస్ సర్జరీ నిర్వహించామన్నారు. సమావేశంలో అను ఇనిస్టిట్యూట్ విశాఖపట్నం యూనిట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీలలిత, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ ఎంజివి ఆదిత్య పాల్గొన్నారు.

పది పరీక్షలు ప్రశాంతంగా రాయండి

ఎటపాక సీఐ గజేంద్ర కుమార్

విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణి

విశాలాంధ్ర-ఎటపాక: పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పది పరీక్షలు ప్రశాంతంగా వ్రాయాలని లిఎటపాక సీఐ గజేంద్ర కుమార్‌లి విద్యార్థులకు సూచించారు. ఈ నెల 3 వ తేదీ నుండి పది పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో మండలంలోని గుండాల, కేఎస్ పురం, గౌరిదేవి పేట, కస్తూరిభ గాంధీ విద్యాలయం పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ శాఖ వారు పరీక్షా ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి పది పరీక్షలలో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై పార్థ సారథి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యా యత్నం

విశాలాంధ్ర-బెలగాం : భార్య మాట వినడం లేదని పుట్టింటికి వెళ్లిపోయి పోలీసు కేసు పెట్టడంతో మనస్తాపం చెంది వ్యక్తి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన శనివారం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం పట్టణం విజయరామరాజు కాలనీకి చెందిన రెడ్డి మణికంఠ రైల్వేలో ఉద్యోగం చేస్తున్నాడు. గతకొంత కాలంగా తన భార్య గొడవపడి కొడుకును తీసుకొని పుట్టింటికి వెళ్ళిపోయింది. పోలీసు స్టేషన్ వరకు వెళ్లడం జరిగింది. తన భార్య కన్నవారు చెప్పినట్లు వింటోందని, శుభ్రంగా కలసి వుందామని చెప్పినా తన మాట వినడం లేదని చుట్టుపక్కల వారికి చెప్పేవాడు. దీనితో మనస్తాపం చెంది ఇంట్లో ఉన్న ఎలుకల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా గమనించిన స్థానికులు పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించలేని జగన్ రెడ్డి ప్రభుత్వం

బుద్ద నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జగన్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎన్నికల్లో హామీ ఇచ్చి వారిని ఇప్పుడు నట్టేట ముంచారని ఉపాధి కల్పన శూన్యమని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న 2 లక్షల 33, వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులను ఆశల పల్లకి ఎక్కించి నెట్టేట ముంచేసారని, సీఎంఐఈ లెక్కల ప్రకారం2016-19 తో పోల్చి చూస్తే 2019-23 పని దొరికిన వ్యక్తుల సంఖ్య 22 లక్షలకు తగ్గిందని అదే సమయంలో 15 ఏళ్ల కంటే ఎక్కువ ఉన్న వ్యక్తులు సంఖ్య 27 లక్షలకు పెరిగిందని పని చేయగలిగే వ్యక్తుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ఉద్యోగ కల్పన మాత్రం శూన్యమని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగాల కోసం వెతుకుతున్న నిరుద్యోగుల సంఖ్య 11 లక్షలు ఈ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు వచ్చే అవకాశం లేదని విసిగి వేసారని,మరో 20 లక్షల మంది ఖాళీగా ఉన్నారని వారికి ఉద్యోగాలు కల్పించడంలో జగన్ రెడ్డి చేతులెత్తేసారని నాగ జగదీష్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ లేక రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాకస్వయం ఉపాధికి ప్రభుత్వం నుండి సహకారం లేకయువత భవితకు ప్రశ్నార్థకంగా మారిందని నాగ జగదీశ్ ఆవేదన వ్యక్తపరిచారు. ఉపాధి ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల్లో 21571 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా చెప్పిన జగన్ రెడ్డికి చీమకుట్టినట్టుగా లేదని నాగ జగదీష్ మండిపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగులకు 5 లక్షల 13 వేల మందికి ఉద్యోగాలు కల్పించినట్లు నాటి మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి శాసనసభ లో ప్రకటన చేశారని సదరు విషయం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కి తెలియకపోవడం అతని అజ్ఞానానికి నిదర్శనమని, కమీషన్ల కక్కుర్తితో మూడున్నర సంవత్సరాల్లో 17 లక్షల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మంది యువతకు గండి కొట్టారని నాగ జగదీష్ అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో డీఎస్సీ రెండుసార్లు నిర్వహించి 18 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ప్రతి ఏటా మెగా డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పిన జగన్ రెడ్డి ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయలేని అసమర్థ ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని, ఎన్నికల సమీపిస్తున్న వేళ గ్లోబల్ ఇన్వెస్టిమెంట్ సమ్మిట్ నిర్వహించి ఏడు లక్షల ఉద్యోగాలు వస్తాయని ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ధి పొందొచ్చు అని దుర్దేశంతో చేసిన ప్రయోగం జగన్ రెడ్డికి యువత తగిన బుద్ధి చెప్పారని నాగ జగదీష్ ఘాటుగా విమర్శలు చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి యువత ఎదురు చూస్తున్నారని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె బాబర్ జిల్లా అధికార ప్రతినిధి కడిమిశెట్టి నర్సింగరావు జిల్లా కార్యదర్శి కుప్పిలి జగన్మోహన్ జిల్లా టి ఎన్‌టియుసి కార్యదర్శి బుద్ధ భువనేశ్వర్ రావు పాల్గొన్నారు.

అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై చలో డిల్లీ

విశాలాంధ్ర- వి.ఆర్. పురం: ఏప్రిల్ 5న అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూ నేమ్ సత్యనారాయణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు సున్నం రంగమ్మ పిలుపునిచ్చారు శనివారం మండల కేంద్రం రేకపల్లిలోని అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబం ధించిన గోడ పత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంఘ టితరంగా ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో ఉద్యోగం భద్రత లేకుండా అనేక విధులను నిర్వహిస్తున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఎద్దేవా చేశారు. అంగన్వాడీల సమస్యలను వెంటనే ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్ర మానికి యావత్ అంగనవాడి అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులు వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు సున్నం రంగమ్మ జిల్లా కమిటీ సభ్యులు కనక లక్ష్మీ డైలీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు పాయం లక్ష్మి అశ వర్కర్ల యూనియన్ నాయకురాలు ఊయిక నూతన అంగన్వాడి జిల్లా కమిటీ సభ్యురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో పౌష్టికాహార పక్షోత్సవం...

విశాలాంధ్ర- దేవీపట్నం :అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి ఐసీడీఎస్ పరిధిలోని వేములవాడ గ్రామంలో సీడిపిఓ ప్రసన్న విశ్వనాథ్ అధ్వర్యంలో వేములకొండ గ్రామ సచివాలయంలో పౌష్టికాహార పక్షోత్స వం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం లో సిడిపిఓ మాట్లాడుతూ రక్త హీనత వున్న గర్భిణీలు, పౌష్టికాహార లోపం వున్న చిన్నారులు పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడీ సిబ్బంది కి తెలియజేశారు.అలాగే అంగన్వాడీ కేంద్రాల లో అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ కల్యాణి గారు,సీత మరియు అంగన్వాడీ సిబ్బంది ఆశ వర్కర్స్ ,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన జగన్ సర్కార్..

టిడిపి విశాఖపట్నం అధ్యక్షులు పల్లా శ్రీనివాస్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: నిరుద్యోగులను జగన్ సర్కార్ తీవ్రంగా మోసం చేసిందని టిడిపి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉందని,యువత మంచి మార్గంలో నడవాల%శీ%టే ఉపాధి అవకాశాలు ఉండాలన్నారు.జగన్మోహన్ రెడ్డి అధికారం రాక ముందు పాదయాత్ర లో జాబ్ క్యాలెండర్ లో ఉద్యోగ అవకాశాలు అంటూ ప్రకటనలు చేశారని, యువత ను మోసం చేసిన ప్రభుత్వం వైసీపీ అన్నారు. వైసీపీ వచ్చాక నిరుద్యోగ 7 శాతం పెరిగింది దీనికి కారణం వైసీపీ విధానమే అన్నారు. ఎన్నికల సమయంలో ప్రత్యేక హెూదా వస్తే ఉద్యోగ అవకశాలు అన్నారని, అధికారంలోకి వచ్చి ఒక్కసారైనా హెూదా కోసం మాట్లాడారా ప్రశ్నించారు. పక్క రాష్టాలకు కూడా పరిశ్రమలు వెళ్లిపోయిన పరిస్థితి లు వైసీపీ వైఖరి వల్లే అన్నారు. కార్పొరేషన్ లు తరుపున యువత కు ఆర్థిక సహాయం లేదని,నేడు చాలా ప్రమాదం స్థాయిలో నిరుద్యోగ సమస్య ఏర్పడిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు వల్ల నిరుద్యోగులు చనిపోయిన పరిస్థితి నెలకొన్నాయని, టీడీపీ హయాంలో 13 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించామని మేకపాటి గౌతమ్ రెడ్డి చెప్పారన్నారు. అన్ని రంగాల్లో రాష్టాని అధోగతి చేశారని మండిపడ్డారు. ఈ సమావేశంలో తెలుగు యువత అధ్యక్షులు వలిశెట్టి తాతాజీ, ప్రధాన కార్యదర్శిమొల్లి పెంటిరాజు, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు రత్నకాంత్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ : ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర-చింతపల్లి : రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనకు సంబంధించిన ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గూడెం కొత్త వీధి మండలం పెదవలస సమీప బొంతువలస వెళ్లే ప్రధాన రహదారి కూడలి వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో రెండు ద్విచక్ర వాహనాలుపై ఉన్న వాహన చోదకులు తీవ్రంగా గాయపడ్డారు. చింతపల్లి మండలం సాడిక గ్రామ నివాసి, చింతపల్లి సచివాలయం-3 డిజిటల్ అసిస్టెంట్ బేరా సింహాచలం, అదేవిధంగా కొయ్యూరు మండలం వెలగలపాలెం గ్రామ నివాసి చింతపల్లి టీవీ-19 పాత్రికేయుడు కొర్ర రాజబాబు లు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను హుటాహుటిన పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అక్కడ వైద్యులు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్య సేవలు నిమిత్తం చింతపల్లి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించగా స్థానిక వైద్యాధికారిణి ఇందిరా ప్రియాంక వైద్యసేవలందించి పరిస్థితి విషమంగా ఉండడంతో మరింత మెరుగైన వైద్య సేవల నిమిత్తం వారిరువురిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరిలో రాజబాబు పరిస్థితి మరింత విషమంగా ఉందని, అదేవిధంగా సింహాచలం కుడి కన్ను తీవ్ర గాయం కావడంతో కంటి వైద్యాధికారిని సంప్రదించాలని కుటుంబ సభ్యులకు ఆమె సూచించారు.

ఏడిఎం కోర్టును పరిశీలించిన జిల్లా జడ్జి

విశాలాంధ్ర-చోడ వరం: చోడవరం ఏ.డి.ఎం. కోర్టును జిల్లా 12వ ఏడిజె న్యాయమూర్తి పి.గో వర్ధన్ శనివారం పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. న్యాయవాదుల బార్ కౌన్సిల్ కొత్త అధ్యక్షుడు డేవిడ్ ఏ.డి.జె. న్యాయమూర్తి ని ఘనంగా సత్కరించారు. స్థానిక న్యాయ స్థానంలో సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ సివిల్ జడ్జి ఎస్.అరుణ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.ఉమాదేవి, జూనియర్ సివిల్ జడ్జి జి.స్వర్ణలత తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ పై దాడి వైసీపీ పిరికి పంద చర్య

పాడేరులో రాస్తారోకో నిర్వహించిన బీజేపీ శ్రేణులు

విశాలాంధ్ర-పాడేరు: బీజేపీ జాతీయ కార్యదర్శి వై సత్యకుమార్ పై నిన్న అమరావతి లో వైసీపీ గూండల చేసిన దాడి వైసీపీ పిరికి పందా చర్య అని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు అన్నారు.శనివారం పాడేరు బీజేపీ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు పాడేరు మండలం లో రాస్తా రోకో నిర్వహించారు. పాడేరు ఐటీడీఏ ఎదు రుగా ఉన్న మెయిన్ రోడ్డు వద్ద బీజేపీ శ్రేణులు మానవహారం గా నిలబడి వైస్సార్సిపి పార్టీ కి వ్యతిరేకం గా నినాధలు చేశారు.విషయం తెలుసు కున్న పాడేరు పోలీస్ లు బీజేపీ నేతలను అరెస్ట్ చేసేందుకు సిద్ధం కగా పోలీస్ లకు బీజేపీ నేతలకు మధ్య తోపులట జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో బీజేపీ శ్రేణులు రోడ్డుపై కూర్చుని నిరసన వ్యక్తం చేసారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ గా వెళ్లి కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వ రరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ అమరావతిలో రైతులు నిర్వహిస్తున్న సమావేశానికి వెళ్తుండగా స్థానిక నందిగ్రామ్ ఎంపీ సురేష్‌బాబు కు చెందిన గూండలు సత్యకుమార్ కాన్వాయి పై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ ఘటన లో సత్య కుమార్, మరో ఎస్సినేత సురేష్‌కుమార్‌కు గాయాలయ్యాయని అన్నారు. బీజేపీ పార్టీ కి రోజు రోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి వైసీపీ పార్టీ ఓర్వలేకున్నదని అన్నారు. దాడి జరుగుతున్న స్థలంలో పోలీస్ సిబ్బంది ఉన్నా కనీసం దాడి చేస్తున్నా వైసీపీ గూండాలను ఆపే ప్రయత్నం వారు చెయ్య లేదన్నారు. తక్షణమే సత్య కుమార్ పై దాడికి ప్రోత్సహించిన నందిగ్రామ్ ఎంపీ సురేష్ బాబుని, దాడికి పాల్పడిన వైసీపీ గూండాలను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మతం శాంత కుమారి, పాడేరు అసెంబ్లీ కన్వినర్ కూడా కృష్ణ రావు, బీజేపీ ఎస్టీ మోర్చా జోనల్ ఇంచార్జి కురుస రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్ల రామకృష్ణ, కే రాఘవేంద్ర రావు, జిల్లా ఉపాధ్యక్షులు శరబ వేమన, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్యకొండ బాబు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్య వతి, జిల్లా కార్యదర్శి జన్ని సత్య వతి,పార్వతమ్మ, పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర, గెమ్మెలి కొండ బాబు, సుధాకర్, కృష్ణ, సురేష్, సత్తి బాబు తదితరులు పాల్గొన్నారు.

మిద్దె పై తోట.. అదరహో ...

- దాబాపై పండ్లు ,ఆకుకూరలు, కూరగాయలు,ఔషధ మొక్కల సాగు
- సేంద్రియ పద్ధతిలో పండిస్తూ సత్ఫలితాలు..
- సొంతంగా కిచెన్ వెస్ట్ తో కంపోస్టు తయారీ..
- రసాయనాలు లేకుండా చీడ పురుగుల నివారణకు..
- ఆదర్శంగా నిలుస్తున్న టెర్రాస్ గార్డెనర్ బంగారు ఝూన్సీ...

(విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం)

ఇప్పుడు భూమి బంగారమైపోయింది. పట్టణాల్లో కూరగాయలు, పండ్లు పండించాలంటే భూమి కరువైపోయింది. దీంతో అనేకమంది తమకున్న మిద్దెల పైన, మేడల పైన సేంద్రీయ పద్ధతిలో పండిస్తూ అనేక మందికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. మనకు కూరగాయలు కావాలంటే బుట్ట చేత పట్టుకుని మార్కెట్‌కు వెళ్తాం.. ఎక్కడ పండించారో, ఏయే ఎరువులు వాడారో తెలియకుండానే బేరమాడి మరీ కొంటాం.. వాటిలో వాడిపోయినవి, పుచ్చిపోయినవి ఉంటే ఉసూరుమనుకుని వదిలేస్తాం.. కానీ.. ఈ గృహిణి మనమే ఆకుకూరలు, కూరగాయలు,పండ్లు పండిస్తే ఎలా ఉంటుంది? అని ఆలోచన వచ్చి అనుకున్నదే తడవుగా మిద్దెపై మొక్కల పెంపకం ప్రారంభించారు. ఏ రోజుకారోజు ఇంటిల్లిపాది తినాలనుకున్న కూరగాయలు, ఆకుకూరలు,పండ్లను ఆ తోట నుంచే సేకరిస్తున్నారు గ్రేటర్ విశాఖ పరిధి 7వ వార్డు , మధురవాడ లో స్వతంత్ర నగర్ ప్రాంతానికి చెందిన గృహిణి బంగారు ఝూన్సీ సేంద్రియ పద్ధతుల్లో మిద్దె మీద వ్యవసాయం చేస్తూ సత్ఫలితాలను సాధిస్తున్నారు .

సేంద్రియ వ్యవసాయంపై మక్కువ...

గ్రేటర్ విశాఖ,7వ వార్డు , మధురవాద లో స్వతంత్ర నగర్ ప్రాంతానికి చెందిన బంగారు ఝూన్సీ కుటుంబ సంరక్షణ చూసుకుంటూనే మిద్దె తోటల సాగుపై ఆసక్తి పెంచుకున్నారు.మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన ఆమె సేంద్రియ వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు. ఇంట్లో ఉండే పాత డబ్బాలు, ప్లాస్టిక్ బకెట్లు, డబ్బాలనే కుండీలు ఉపయోగిస్తూ మొక్కలు పెంచుతున్నారు. కొన్ని మొక్కలకు మార్కెట్‌లో లభించే గ్రో బ్యాగ్‌లనూ వాడుతున్నారు. అంతే కాకుండా పండ్ల మొక్కల కోసం శాశ్వత మడులను నిర్మించుకొన్నారు. ఎలాంటి రసాయనిక ఎరువులు వాడకుండా వారి ఇంటిపై ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నారు. బెండ, గోరు చిక్కుడు, సొరకాయ, మిర్చి, వంగ, బీర, దొండ, టమాటా, మునగ వంటి కూరగాయలు, పొన్నగంటి, గోంగూర,పాలకూర,కొత్తిమీర ,పుదీన,కరివేపాకు వంటి ఆకుకూరలు, వాము, తులసి వంటి ఔషధ మొక్కలను సాగు చేస్తున్నారు. ఇక పూల మొక్కల సంగతి సరే సరి. ఒక్కసారి డాబా పైకి వెళితే చాలు చిన్నపాటి తోట మనకు స్వాగతం పలుకుతుంది.ఇక పండ్ల విషయానికొస్తే మామిడి ,సపోటా ,నారింజ ,బత్తాయి ,నిమ్మ ,దానిమ్మ,డ్రాగన్ ఫ్రూట్స్ ,స్టార్ ఫ్రూట్స్ ,అంజీర ,టేబుల్ నిమ్మ ,మల్బరీ ,చెరుకు ,నేరేడులను పండిస్తూ అందరిని ఆశ్చర్య పరుస్తున్నారు .

కిచెన్ వేస్ట్ తో కంపోస్ట్ తయారీ...

ఎటువంటి రసాయనాలు వాడకుండా ఝూన్సీ తన మిద్దె తోటకు కావాల్సిన ఎరువులను వంట గది వ్యర్థాలతో తయారు చేసుకొంటున్నారు.అలాగే చెట్ల నుండి వచ్చిన ఎండిటాకులు,తీసేసిన మొక్కలతో కూడా కంపోస్ట్ తయారు చేసి మొక్కలకు ఎరువులుగా అందిస్తున్నారు.అలాగే చోహాన్ క్యూ పద్ధతుల్లో అనేక రకాల సేంద్రియ ఎరువులను తయారు చేస్తూ మొక్కలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు.

రసాయనాలు వాడకుండా చీడపురుగుల నివారణ..

సేంద్రియ విధానంలో మిద్దె మీద వ్యవసాయం చేస్తున్న బంగారు ఝూన్సీ అదే రీతిలోనే అనేక పద్ధతుల్లో చీడ పురుగులను నియంత్రిస్తూన్నారు. వేప నూనె,కుంకుడికాయ రసం, గ్రుడ్డు నూనె,ఇంగువా ద్రావకం,మిర్చి ద్రావకం లాంటివి వినియోగిస్తూ మొక్కలను జాగ్రత్త పెంచుతూ సత్ఫలితాలను సాధిస్తున్నారు.

భర్త సహకారంతో ..

రసాయనిక ఎరువులు వాడకుండా ఇప్పుడు పంటలు పండించడం చాలా అరుదు. ఇలాంటి సందర్భంలో సాధ్యమైనంత మేరకు సేంద్రియ, ప్రకృతి సేద్యంలో పండించిన కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవాలని డాక్టర్లు, ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. కుటుంబ సభ్యులకు మంచి ఆహారాన్ని అందిస్తున్నారు. సాగుపై ఆసక్తి ఉన్న బంగారు ఝూన్సీ చిన్నప్పుడు నుండి వ్యవసాయంపై పెంచుకున్న మక్కువతో ఇప్పుడు ఆచరణలోకి పెట్టి భర్త సహకారంతో సేంద్రియ వ్యవసాయాన్ని చేస్తున్నారు. ఎంత బిజీగా ఉన్నప్పటికీ ప్రతిరోజు కొంత సమయాన్ని మొక్కల పెంపకానికి కేటాయిస్తారు.

మన ఆరోగ్యం మన చేతుల్లోనే..

సేంద్రియ పద్ధతిపై అవగాహన పెంచుకుని మిద్దె తోట ప్రారంభించానని, మొదట ఆకుకూరల సాగు చేశానని, తర్వాత కూరగాయల సాగు ప్రారంభించన్నారు. ఆ తర్వాత పండ్లను కూడా పండించడంతో క్రమంగా సాగు వ్యాపకంగా మారిందని, ఇప్పుడు ఇంట్లో పూర్తిగా ఆర్గానిక్ కూరగాయలనే వాడుతున్నాం అన్నారు. మిద్దె తోటల పెంచడానికి పెద్దగా ఖర్చు కావడం లేదని, ఇప్పటికీ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని నేను నమ్ముతానన్నారు. చిన్న జాగ్రత్తలు తీసుకుని మన ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చు ఝూన్సీ తెలిపారు.